www.methukuseema news | Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం | తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | సోమవారం | 18 నవంబర్ 2024

Published from : Hyderabad,Sanagareddy | పేజీలు :06 వేల : 5.00






# అందోల్ - జోగిపేట లో ప్రజాపాలన

# ప్రజా విజయోత్సవ సంబరాలు

- తొమ్మిదిన్నర సంవత్సరాల నిరంకుశ పాలనలో ప్రజలు మగ్గిపోయారు - కుటుంబ పాలనలో పరిష్కారం కాని ఎన్నో సమస్యలు ప్రజాపాలనలో పరిష్కారమయ్యాయి - కుటుంబ పాలనలో రాష్ట్రం అప్పుల పాలైంది - ప్రజా ప్రభుత్వం 11 నెలల్లో 56 వేల కోట్ల అప్పు తీర్చింది - ప్రజా పాలనలో జాబ్ క్యాలెండర్ అమలు అవుతున్నది - నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయి - ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమే - కుట్రలు కుతంత్రాలతో ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని చూడడం బిఆర్ఎస్ నైజం - 10 సంవత్సరాలలో పెరుగని మిస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్కే దక్కుతుంది - విద్య, వైద్య సౌకర్యాల మెరుగుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ - త్వరలో జిల్లాకు ఒక నర్సింగ్ కళాశాల ఏర్పాటు

హైదరాబాద్,నవంబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : ఇచ్చిన మాటకు కట్టుబడి ఏడాది పాలన పూర్తికాకముందే ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంది. ఆందోల్ నియోజకవర్గం లో జోగిపేటలో నిర్వహించిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవ సభలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు -2024 భాగంగా అందోల్ నియోజకవర్గం కేంద్రమైన జోగిపేటలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సంబరాలకు ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు.. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ... గత 9 ఏళ్ల కుటుంబ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబి లో కూరుకపోయిందన్నారు. సుమారు 7 లక్షల కోట్ల అప్పు తెలంగాణ ప్రజలపై బిఆర్ఎస్ ప్రభుత్వం మోపిందన్నారు. కల్లబొల్లి మాటలతో, మాటల గారడీలతో కాలం వెళ్ళబుచ్చింది తప్ప ఏ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు గత ప్రభుత్వంలో అమలు కాలేదు అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ లో 13 సంవత్సరాల క్రితం శస్త్ర చికిత్సల ధరలు నిర్వహించగా ఇప్పటివరకు అవే ధరలు ఉండడంతో కార్పొరేట్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ లో వైద్యం చేయడానికి గత ప్రభుత్వంలో నిరంకరించాయన్నారు. ప్రజా ప్రభుత్వం రాగానే శస్త్ర చికిత్సల ధరలను పెంచి ఆరోగ్యశ్రీ కింద రూ 10 లక్షల వరకు వైద్య ఖర్చులు ప్రభుత్వం చెల్లిస్తుంది అన్నారు. గత పది సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు లేక నానా ఇబ్బందులు పడ్డ, గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రజా ప్రభుత్వం రాగానే ఉపాధ్యాయులకు పదోన్నతులు వచ్చాయన్నారు డీఎస్సీలో కొత్త టీచర్లు వచ్చారన్నారు. విద్యార్థులకు మిస్ చార్జీలు పెరిగాయని కాస్మెటిక్ ఛార్జీలు పెరిగాయని దీంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, ప్రభుత్వం చేసిన రూ 56 వేల కోట్ల అప్పులను తీర్చిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు. సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇచ్చిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణలో భూసంస్కరణలు అమలయ్యాయి అన్నారు. ఇందిరమ్మ ఇల్లు వచ్చాయన్నారు. మిగతా 2 లో.చేయని

## వరిసాగు పెరగడానికి కాళేశ్వరంకు సంబంధంలేదు

**ప్రాజెక్టు లేకున్నా రాష్ట్రంలో రికార్డు స్థాయి దిగుబడి : సీఎం రేవంత్ రెడ్డి**

**తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తొలిసారి ఘనత సాధించాం**

**అన్నదాత శ్రమవల్లే ఇది సాధ్యమైంది - భారాస ప్రచారాలు పటాపంచలైయ్యాయని వెల్లడి**



హైదరాబాద్,నవంబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో సంబంధం లేకుండా ఈ ఘనత సాధించినట్లు చెప్పారు. దీంతో కాళేశ్వరం వల్లే వారి సాగు పెరిగిందన్న భారాస ప్రచారం పటాపంచలైందన్నారు. తెలంగాణ రైతు దేశానికే గర్వకారణమని పేర్కొన్నారు. అన్నదాత శ్రమ వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. అత్యధిక దిగుబడి ఘనత సాధించేందుకు కారణమైన తెలంగాణలోరి ప్రతి రైతుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## హైదరాబాద్ నగరాన్ని కాలుష్యం నుంచి కాపాడుదాం



**తెలంగాణలో నేటి నుంచి కొత్త ఈవీ పాలసీ - ఈవీ వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు వాహనాల కొనుగోలుపై దృష్టి పెట్టాలి - హైదరాబాద్ మరో ఢిల్లీలా మారొద్దు : మంత్రి పొన్నం**

హైదరాబాద్,నవంబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : ఢిల్లీ మాదిరిగా హైదరాబాద్లో కాలుష్యం కోరలు చాచి "కుండా ఉండేందుకు కొత్త ఈవీ పాలసీ తీసుకొచ్చామని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నా రు. గత ప్రభుత్వంలో 2020 నుంచి 2030 వరకు ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీని తీసుకొచ్చారని చెప్పారు. సు మారు 5 వేల వాహనాల వరకు రాయితీ ఇచ్చి ఆతర్వాత

2 లో

## మామునూర్ ఎయిర్పోర్ట్ నిర్మాణంలోముందడుగు

**భూసేకరణకు రూ.205 కోట్లు విడుదల**



2 లో

# హైదరాబాద్ నగరాన్ని కాలుష్యం నుంచి కాపాడుదాం

చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. కానీ తమ ప్రభుత్వం వినియోగదారులకు అధిక లాభం చేకూరే విధంగా నూతనంగా ఈవీ పాలసీని తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ లోని సచివాలయంలో జరి గిన మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఈవీ పాలసీ వివరాలను వెల్లడించారు. జీవో నంబరు 41 ద్వారా రెండేళ్ల వరకు ఈవీ పాలసీని తీసుకొ చ్చా మని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ పాలసీ 2026 డిసెంబరు 31 వరకు కొనసాగుతుందని అన్నా రు. సోమవారం నుంచి ఈ జీవో ద్వారా ఎలక్ట్రిక్ వాహనాల పాలసీ అమల్లోకి వస్తుందన్నారు. తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనాలకు పరిమితి లేదని చెప్పారు. కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్ ను మార్చాలని సీఎం సీఎం రేవంత్ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో ఈవీ ప్రణాళికలు తీసుకువచ్చని పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ 4 వీలర్స్ టూ వీలర్స్ ఎలక్ట్రిక్ ట్రాన్స్ పోర్ట్ వాహనాలు, నాన్ ట్రాన్స్పోర్టు వాహనాలు, ఆటోలు, ఎలక్ట్రిక్ బస్సులకు టాక్స్ పాటు రిజిస్ట్రేషన్ టాక్స్ లో వందశాతం మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయిం చిందని వెల్లడించారు. తద్వారా వాహనదారులకు ఏడాదికి సుమారు రూ. లక్ష పైగా ఆదా అవుతుందని అన్నారు. హైదరా బాద్ లో ఇప్పుడున్న మూడు వేల బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తేవాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారని వెల్లడిం చారు. త్వరలోనే సిటీలో మొత్తం ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులు తీసుకొ స్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. అదనపు ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల కోసం ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ఈ ఈవీ పాలసీ కేవలం హైదరాబాద్ జీహెచ్ ఎంసీ పరిధిలో మాత్రమే కాకుండా తెలంగాణవ్యాప్తంగా అమల్లో ఉంటుందని అన్నారు. ఈవీ వాహనాలకు ప్రాధాన్యత ఇవ్వండి.. భవిష్యత్ తరాలను కాలుష్యం నుంచి కాపాడండి అని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

---

# మామునూర్ ఎయిర్పోర్ట్ నిర్మాణంలో ముందడుగు

హైదరాబాద్,నవంబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : వరంగల్ జిల్లా మామునూర్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో ముందడుగు పడింది. ఎయిర్ పోర్ట్ విస్తరణకు అవసరమైన 253 ఎకరాల భూసేకరణకు రూ.205 కోట్లను విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు చేసింది. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి సంబంధించి డిజైన్లతో కూడిన డిటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) చేయాలని ఎయిర్ పోర్ట్ అథారిటీకి తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ లేఖ రాసింది. మామునూర్ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల ఒప్పందాన్ని జిఎంఆర్ సంస్థ విరమించుకుంది. ఇప్పటికే ఎయిర్ పోర్ట్ పరిధిలో 696 ఎకరాల భూమి ఉంది. అదనంగా 253 ఎకరాల భూమిలో కొంత రన్ వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఎటిసి), నెవిగేషనల్ ఇన్స్ట్రుమెంట్ ఇన్స్టలేషన్ విభాగాల కోసం నిర్మాణాలు చేపట్టన్నున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. నిధుల విడుదలపై మంత్రి కొండా సురేఖ హర్షం మామునూరు ఎయిర్ పోర్టు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.205 కోట్లను కేటాయిస్తూ జిఓ విడుదల చేయడం పట్ల అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. మామునూరు ఎయిర్ పోర్టు ఏర్పాటు తన రాజకీయ ప్రస్థానంలో మైలురా యిగా నిలిచిపోతుందని అన్నారు. వరంగల్ బిడ్డనైన తాను మంత్రిగా వున్న సమయంలో వరంగల్ ప్రజల చిరకాల వాంఛ అయిన మామునూరు ఎయిర్ పోర్టుకు మోక్షం లభించడం ఎంతో భావోద్వేగాన్ని కలిగిస్తున్నదని మంత్రి సురేఖ పేర్కొన్నారు. మామూనూరు ఎయిర్ పోర్టు ఏర్పాటుకు పట్టువదలకుండా శ్రమించి అనుకున్నది సాధించిన సీఎం రేవంత్ రెడ్డి కి ఈ సందర్భంగా మంత్రి సురేఖ కృతజ్ఞతలు తెలిపారు. దీంతో పాటు వర్షాకాలంలో కాకతీయ మెగా టెక్స్టైల్పార్క్కు పొంచి వున్న ముంపును నివారించేందుకు గాను అవసరమైన పనులు చేపట్టే నిమిత్తం రూ.160.92 కోట్లను విడుదల చేస్తూ ప్రభుత్వం మరో జీవో విడుదల చేయడం పట్ల మంత్రి సురేఖ సీఎం రేవంత్ రెడ్డిగారికి ధన్యావాదాలు తెలిపారు.

---

# అందోల్ - జోగిపేట లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ సంబరాలు

ఎన్నో సంక్షేమ పథకాలను 11 నెల లలో అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వానికి దక్కుతున్నారు. రూ. లు 2లక్షల రుణమాఫీని ఏక కాలంలో అమలు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని. త్వరలో మిగిలిపోయిన రైతులకు కూడా రుణమాఫీ చేయనున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారద్యం లో ప్రజా ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తున్నది అన్నారు. త్వరలో రైతులకు రైతు భరోసా సైతం ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి బి ఆర్ ఎస్ నాయకులు కుట్రలు పన్నుతున్నారన్నారు. తెలంగాణ ప్రజలు శాంతికాముకులని గత ప్రభుత్వంలో 960 రోజులు నిరసన దీక్షలు చేపట్టి మల్లన్న సాగర్ భూ బాధితులు శాంతితో పద్ధతిలో నిరసనలు తెలపడం ద్వారా, కోర్టుల ద్వారా ప్రభుత్వం తలవంచి రూ.12 లక్షల నష్టపరిహారం దక్కించుకున్నారన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో సింగూరు డ్యాం నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు భూములు , పునరావాస గ్రామాలు , దేవాలయాలు, బడులు, ఇండ్లు నిర్మించి నా ఘనత కాంగ్రెస్కే దక్కుతుందన్నారు. సింగూరు నీళ్లు జిల్లాకే దక్కాలని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి జిల్లాలో చేపట్టిన పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం గత కాంగ్రెస్ ప్రభుత్వం 160 కోట్లతో సింగూరు వరద కాలువలను తవ్వించి పంట పొలాలకు సింగూరు జలాలు అందించింది అన్నారు. త్వరలో సింగూరు కాలువల కాంక్రీట్ లైనింగ్ పనుల కోసం రూ. 160 కోట్లతో పనులకు శంకుస్థాపన చేసే పనులు ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు.



గత కాంగ్రెస్ ప్రభుత్వంలోని వట్పల్లిలో మార్కెట్ యార్డు ఏర్పాటయింది అన్నారు. ప్రస్తుతం వట్టిపల్లిలో 30 పడగల ఆసుపత్రి మంజూరు అయినట్లు తెలిపారు. రూ.160 కోట్లతో బోరంచ బొగ్గులపల్లి ఎత్తిపోతల పథకాలు చేపట్టడం ద్వారా ఆందోల్ నారాయణఖేడ్ నియోజకవర్గం కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రహరీ గోడల నిర్మాణానికి అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తికాకముందే ప్రభుత్వంపై బీఆర్ఎస్ కుట్రలు పన్నుతున్నదన్నారు. లంగిచర్ల దాడి సంఘటన ఇందుకు నిదర్శనం అన్నారు. కలెక్టర్ పై దాడి చేసి కుట్రపూరిత రాజకీయాలు చేయడం బి ఆర్ ఎస్ నాయకులకి చెల్లింది అన్నారు. లగచర్ల దాడికి సంబంధించి కొంతమంది నాయకులు ఢిల్లీకి పోయారని ఢిల్లీకి పోయి కేసులు మాఫీ కి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. గుండాయిజాన్ని అబద్ధాలను రౌడీయిజాన్ని రూపుమాపాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో తెలంగాణలో అనేక మార్పులు తీసుకురాబోతున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. త్వరలో తెలంగాణ రైతులకు రైతు భరోసా ప్రభుత్వం అందించనుంది అన్నారు. కాంగ్రెస్కు జవాబుదారితనంతో పరిపాలనను అందిస్తున్నామన్నారు. తన 33 సంవత్సరాల రాజకీయ జీవితంలో గెలిచినా ఓడిన ఈ ప్రాంతంను పార్టీని వీడలేదు అన్నారు. ఇచ్చిన మాట కట్టుబడి ఉండేది కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అనేక మార్పులు తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు ఇందుకోసం అనేక సంస్కరణలు అమలు చేయనున్నట్లు విద్య వైద్య సౌకర్యాల మెరుగు కోసం విప్లవాత్మక మార్పులు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా కో మెడికల్ కళాశాల ప్రారంభించడంతోపాటు ప్రతి జిల్లాకు ఒక నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయనట్లు రాష్ట్రంలో త్వరలో 16 జిల్లాలలో నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు కానున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రజా పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ . పి.సంజీవరెడ్డి, టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్ల అంజయ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, లక్ష్మి శేషారెడ్డి జగన్మోహన్ రెడ్డిలు, జహీరాబాద్ మాజీ మంత్రి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యేలు మదన్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు జగ్గారెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

---

# ర్యాగింగ్ పై కఠినం



హైదరాబాద్,నవంబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : హైదరాబాద్ ర్యాగింగ్ వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగా హన కల్పించేలా అన్ని కళాశాలల్లో కార్యక్రమాలు నిర్వహించాలని, ఇందుకు పోలీస్ శాఖ సహకారం తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా ఆదేశించారు. ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థికి గుండు కొట్టించిన ఘటనపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై విచారణ చేపట్టి, తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఇటువంటి ఘటనలు పునరా ఆదేశం ఖమ్మం ఘటన పునరావృతం కావద్దు అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు అధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ్మా వృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. ఉన్నతాధికారులతో మంత్రి దామోదర రాజన ర్సింహ్మా ఆదివారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వైద్య కళాశాలలో ర్యాగింగ్ ఘటనలపై దామోదర రాజ నర్సింహ్మా అసంతృప్తి వ్యక్తం చేశారు. ర్యాగింగ్ తో విద్యార్థుల భవిష్యత్తైన ప్రభావం పడకుండా చూడా లని ఉన్నతాధికారులకు సూచించారు. తమ జూనియర్లతో సీనియర్ల స్నేహపూర్వకంగా ఉండాలని, ర్యాగింగ్ పేరుతో భయాందోళనకు గురి చేయవద్దని మంత్రి సూచించారు.'108 సేవ'లు మరింత బలోపేతం అత్యవసర పరిస్థితులలో రోగులకు సేవలు అందించే 108 అంబులెన్స్ సేవలను మరింత బలోపేతం చేస్తు న్నామని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 'గుండెపోటు రోగిని మధ్యలో వదిలేసి వెళ్లిన 108 డ్రైవర్ ' సంఘటన విచారణకు మంత్రి ఆదేశించారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తు లో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా 108 సేవలను అందిం చేందుకు సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో వైద్య ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టిందన్నారు గిరిజన, గ్రామీణ ప్రాంతాలతో పాటు అర్బన్, పట్టణ ప్రాంతాలలో ఏదైనా అత్యవసర పరిస్థితులలో 108 నెంబర్కు సమాచారం వచ్చిన వెంటనే మిషన్ ఆఫ్ సేవింగ్ లైవ్లో భాగంగా అత్యల్ప సమయం లో ఘటనాస్థలానికి వేగంగా చేరుకుని, ప్రథమ చికిత్స అందించి, దగ్గరలోని ఆసుపత్రికి తరలిస్తారని వివరించారు. సేవింగ్ లైవ్స్ వైద్య సేవలు అందేలా భౌగోళికంగా నెట్వర్క్ రూపొందిస్తున్నామని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. పారదర్శకంగా ఉద్యోగాల భర్తీ..విద్యార్హతలు, రాతపరీక్షలు ఇతర నిబంధన ప్రకారమే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. ఇందులో ఎటువంటి రాజీలేదని, ఉద్యోగాలు ఇప్పిస్తామని దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని నిరుద్యోగులకు ఆయన సూచించారు. ఉద్యో గాలు ఇప్పిస్తామని మోసం చేసే వారి సమాచారాన్ని పోలీసులకు ఇవ్వాలని, వారిపైన ఫిర్యాదు చేయాలని ఆయన ఆదివారం ఒక ప్రక టనలో సూచించారు. మెడికల్ రిక్రూట్మెంట్ బోర్డుకు మోసగాళ్ల సమాచారాన్ని అందజేయాలని ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు తెలి పారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. మెడికల్ అండ్ హెల్త్ సర్వీ సెస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా 11 నెలల్లోనే 7 వేల పైచిలుకు పోస్టులను భర్తీ చేశామని గుర్తు చేశారు. మరో 2322 నర్సింగ్ ఆఫీ సర్ పోస్టులు,732 ఫార్మసిస్ట్ (గ్రేడ్ 2) పోస్టులు, 1284 ల్యాబ్ టెక్నీ షియన్లు, 435 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, 156 ఆయుష్ మెడికల్ ఆఫీసర్లు, 45 అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎంఎన్ఎ) పోస్టులు, 24 ఫున్ఇన్స్ట్రక్టర్ పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని వివరిం చారు. భవిష్యత్తులో మరిన్ని పోస్టులకు నోటిఫికేషన్లు జారీ కానున్నా యని మంత్రి తెలిపారు.

---

# భవిష్యత్ తరాల కోసమే మూసీ పునరుజ్జీవం

## కేటీర్ ను కాపాడేందుకే.. మూసీపై భాజపా డ్రామా లగచర్ల ఘటనలో కేటీఆర్ తప్పు బహిర్గతమైంది: పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్,నవంబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : భవిష్యత్ తరాల కోసమే మూసీ పునరుజ్జీవానికి శ్రీకారం చుట్టామని టీపీసీసీ అధ్యక్షుడు హైదరాబాద్ ను అన్నారు. సీఎం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించాలని కోరారు. గాంధీబ వన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తమది బుల్డోజర్ ప్రభుత్వం కాదని.. ఆ తరహా ప్రభుత్వం యూపీలో ఉందని అన్నారు. మోదీ ఆదేశిస్తే.. యోగీ పాటిస్తారని వ్యాఖ్యానించారు. లగ చర్ల ఘటనలో కేటీఆర్ తప్పు బహిర్గతమైందన్నారు. కేటీర్ ను కాపాడడానికే మూసీపై భాజపా, భారాసలు డ్రామాలాడుతున్నాయి. ప్రజల్లో వ్యతిరేకత భారాస నేతలు సృష్టించిన కట్టుకథ. అద్భుతంగా పరిపాలన చేస్తున్న ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఎందుకు వస్తుంది? మూసీ పరివాహక ప్రాంతంలో ఒక్క రోజు నిద్రతో ఏం తెలుసుకున్నారో భాజపా నేతలు చెప్పాలి. ఎవరు అడ్డుపడినా మూసీ పునరుజ్జీవం ఆగదు. మూసీ పునరుజ్జీవంలో ఇళ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇస్తాం. సబర్మతిపై లేని అభ్యంతరం మూసీపై ఎందుకు? మార్పుకోసమే ప్రజలు అధికారం ఇచ్చారు. ఆ మార్పును చూపించబోతున్నాం. తెలంగాణ అభివృద్ధి విషయంలో మరో మాట లేదు. మూసీ పునరుజ్జీవంలో నష్టపోయిన వారిని ఆదుకుం



టాం. భాజపా, భారాస రెండూ ఒకటే. ఒకరికొకరు సాయం చేసుకుంటున్నారు. కేటీఆర్పై వస్తున్న ఆరోపణలను పక్కదారి పట్టించడానికే భాజపా మూసీ నిద్ర నాటకమాడింది. మూసీ పునరుజ్జీవానికి సలహాలు, సూచనలు ఇస్తే తీసుకుంటాం. హైదరాబాద్ ను ప్రపంచ మహా నగరాల సరసన చేర్చేందుకు సీఎం రేవంత్రెడ్డి దగ్గర విజన్ ఉంది" అని హైదరాబాద్ ను అన్నారు.

# సదాశివపేటలో సదర్ సమ్మేళనం




సదాశివపేట,నవంబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీలో శనివారం రాత్రి లడ్డు యాదవ్ ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడూరు రమేష్, బిఆర్ఎస్ నాయకులు నాగుల విజయకుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదర్ సమ్మేళనాని నిర్వహించిన యాదవ సంఘం సోదరులను అభినందించారు. యాదవ సోదరులు పోతులతో చేయించిన నృత్యాలు అందరినీ అలరించాయి. యువకులు తీన్మార్ స్టెప్పులతో పోతులను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో విజయ్ యాదవ్, మంబిగారి ఆంజనేయులు, నాగరాజు,నాసర్,అప్పి, అరుణ్, వాజిద్, గణేష్, షారుక్, అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి చెక్కును అందచేసిన టీజిఐఐసి చెర్మైన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి

సదాశివపేట,నవంబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట ఆరో వార్డు శ్రీ కృష్ణ నగర్ కాలనీ లో పేద కుటుంబానికి చెందిన కిర్పాల్ సింగ్ దంపతుల కుమారుడి గుండె సర్జరీ నిమిత్తం చికిత్సకు డబ్బులు లేకపోవడంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లక్ష రూపాయల ఎల్ ఓ సి చెక్కును టీజీ ఐఐసి చైర్ పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి చేతుల మీదుగా ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ,వార్డ్ కౌన్సిలర్ గుండు రవి, లక్ష్మీ ప్రసన్న, శంకర్ గౌడ్ పాల్గొనడం జరిగింది.




# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

**- ఇప్పటికే గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేశా - కుమ్మరి లింగయ్య**



పుల్కల్,నవంబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : త్వరలో రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో తమను గ్రామ ప్రజలు ఆదరించి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని కుమ్మరి లింగయ్య అన్నారు ఆదివారం నాడు పుల్కల్ మండల పరిధిలోని పెద్దరెడ్డిపేట గ్రామానికి చెందిన కుమ్మరి లింగయ్య తమ సొంత గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తమ గ్రామాన్ని ఏలిన నాయకులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసమే పని చేశారన్నారు తాము అలా కాదని గత నెల రోజుల క్రితం తమ సొంత ఖర్చులతో పెద్ద రెడ్డి పేట గ్రామంలో రెండు మంచినీటి బోర్లు పలు వార్డులలో మురికి కాలువలపై ర్యాంపులు పలు వార్డులలో మట్టి రోడ్లు. గ్రామంలో విద్యుత్ సమస్య లేకుండా చేశామన్నారు అంతే కాకుండా తమ గ్రామ ప్రజలు దోమల కాటు వల్ల పలు రకాల విష జ్వరాలతో బాధపడుతుంటే వాటిని నివారించేందుకు గ్రామం లో అన్ని వార్డుల్లో క్రిమిసంహారక మందులను పిచికారి చేయించామన్నారు వీటన్నిటిని తమ సొంత ఖర్చులతో చేయించడం జరిగిందన్నారు కావున త్వరలో జరగబోయే గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో తమను గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండడమే కాకుండా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు తాము సర్పంచ్ గా గెలిస్తే గ్రామంలో ఏ ఇంటి ఆడపడుచు వివాహం జరిగినా పుస్తె మెట్టెలు. అంతేకాకుండా గ్రామంలో ఎవరైనా అనివార్య కారణాలవల్ల చనిపోతే వారి దహన సంస్కరాల కోసం రూ పదివేల రూపాయలు నగదు చెల్లిస్తామన్నారు తమ గ్రామ పాఠశాలలో పదవ తరగతిలో టాప్ మార్కులు వచ్చిన ప్రతి విద్యార్థికి రూపాయలు ఐదువేల చొప్పున అందిస్తామన్నారు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి కృషి చేస్తామన్నారు కులమతాలు క తీతంగా అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం జరిగే విధంగా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తమ పెద్ద రెడ్డి పేట గ్రామాన్ని పుల్కల్ మండలం లోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు కావున గ్రామ ప్రజలు తమను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన గ్రామస్తులకు కోరారు ఈ కార్యక్రమంలో పెద్ద గొల్ల సుభాష్. ఎర్ర మల్లేశం పలువురు మాజీ వార్డు సభ్యులు గ్రామ యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దున్న రాజాలపై జగ్గారెడ్డి స్టెప్పులు



సంగారెడ్డి,నవంబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా కేంద్రంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం ఉత్సాహంగా జరిగింది. ప్రత్యేకంగా విద్యుత్ దీపాలంకరణలో భారీగా ఏర్పాట్లు చేశారు. సదర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఐబీ వద్ద యాదవులు సదర్ వైభవంగా నిర్వహించారు. హైదరాబాద్ నుంచి తెప్పించిన దున్న రాజుల విన్యాసాలు, యాదవుల ఆటపాటలు పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. జగ్గారెడ్డి దున్న రాజులపై ఎక్కి హుషారుగా యాదవ సోదరులతో కలిసి డాన్సులు చేశారు. సదర్ ఉత్సవం సందర్భంగా యాదవుల కులదైవం అయిన శ్రీకృష్ణుని పాటను యాదవులతో కలిసి పాడారు. సదర్ సమ్మేళనంలో టీజీఐఐసీ ఛైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ తోపాజి అనంతకిషన్, జూలకంటి ఆంజనేయులు, కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్, సదర్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రదీప్ యాదవ్, బాలు యాదవ్, శ్రీశైలం యాదవ్, సతీష్ యాదవ్, నాగుయాదవ్ తో పాటు పెద్ద సంఖ్యలో యాదవులు మహిళలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి




నర్సాపూర్,నవంబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం కొండాపూర్ 765- డీ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. అతి వేగంగా వచ్చిన ఓ కారు. ఎదురుగా వస్తున్న బైకును ఢీ కొట్టినట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు.

# ఢిల్లీకి పోగానే.. కేసులు ఖతం

**ఫోన్ ట్యాపింగ్, ఈ- ఫార్ములా కేసులూ అంతే రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ కేంద్రమంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్**



సంగారెడ్డి,నవంబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ నడు స్తున్నాయని, అసలైన నిందితులను వదిలేసి అమాయకులను అరెస్టు చేస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఇవాళ ఆయన సంగారెడ్డిలో మీడియాతో మాట్లాడుతూ.. లగచర్లలో కలెక్టర్, అధికారులపై దాడులు చేసింది బీఆర్ఎస్ పార్టీ వారేనని అన్నారు. దీని వెనక కేసీఆర్ కొడుకు కేటీఆర్ ఉన్నాడని ప్రభుత్వం ప్రకటించినా, ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. కేటీఆర్ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ హైకమాండ్ను కలవడంతో కేసు మాఫీ అయిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం స్కామ్, ఫోన్ ట్యాపింగ్, ధరణి విష యంలోనూ ఇదే జరిగిందన్నారు. దీపావళి ముందు బాంబు పేలుతుందని కాంగ్రెస్ నేతలు చెప్పినా సుతిలిబాంబు కూడా పేలలేదని విమ ర్శించారు. కేటీఆర్ను అరెస్టు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యం.. చేతగానితనం అని బండి మండిపడ్డారు. కేటీఆర్ కుటుంబానికి రేవంత్ కుటుంబానికి వ్యాపార పరంగా సంబంధాలు ఉన్నాయని, తాను నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటావా..? అంటూ కేటీఆర్కు బండి సంజయ్ సవాల్ విసిరారు. బీజేపీ అధ్యక్ష పదవిపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా కేంద్రమంత్రిని అయిన తనకు అధ్యక్ష బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉండదని స్పష్టం చేశారు.

# జిల్లా గ్రంథాలయములో విద్యార్థులకు ఉపన్యాస పోటీ



సంగారెడ్డి,నవంబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : గ్రంథాలయ వారోత్సవాల్లో బాగంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఆదివారం జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పాఠశాల స్థాయి విద్యార్థులకు "వాతావరణ కాలుష్యం - కారకాలు దాని ప్రభావం" అనే అంశం పై "ఉపన్యాస పోటీ" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు జి.అంజయ్య, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వసుంధ, సహాయ గ్రంథపాలకులు ఆర్.శ్రీనివాస్, సిబ్బంది వరలక్ష్మి, సావిత్రి, మంజుల, వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.